## బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు బిసి సంఘాల వినతి





# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 05 నవంబరు, 2025 | పేజీలు : 08


# రైతులను ఆదుకునేందుకు సర్వే పూర్తి

వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను త్వరితగతిన తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి
ఇండ్లు దెబ్బతిన్న బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
పంటలు, రోడ్ల నష్టంపై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం

**పజాపక్షం/హనుమకొండ:** పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు చేపట్టిన సర్వేను త్వరగా పూర్తిచేయాలని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కన్సరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి ధర్మసాగర్ వేలేరు మండలాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కలిగిన పంటలు రోడ్ల నష్టం పై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ధర్మసాగర్, వేలేరు మండలాల్లో భారీ వర్షాలతో వివిధ పంటలు, పశు సంపద , రోడ్లు, కల్వర్టులు దెబ్బతిన్న వివరాలను, ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు, పంట నష్ట వివరాల నమోదు, తదితర వివరాలను సంబంధిత శాఖల అధికారులు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ భారీ వర్షాలతో నీటి సామర్థ్యం ఎక్కువగా ఉన్నందున ధర్మసాగర్ రిజర్వయర్ గేట్స్ ఎత్తాలాన్నారు. భారీ వర్షాలు రెండు రోజులపాటు ఉన్నందున సాగునీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు చేపట్టాలన్నారు. క్లౌడ్ బరస్ట్ వరంగల్ లోనే చూపిస్తున్నందున రిజర్వాయర్ గేట్స్ నుండి నీటి విడుదల చేయాలన్నారు. పంటల నష్టం వివరాలను రైతులకు ఇబ్బందులు కలగకుండా నమోదు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతుల పరిస్థితి అధ్వానంగా మారిపోయిందని, నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా లిబరల్ గా పంట నష్ట వివరాలు నమోదు చేయాలి. పలు గ్రామాలలో రైతులు ఆరబోసిన ధాన్యము కొట్టుకుపోయిందని, అలాగే తడిసిన ధాన్యము ని బాయిల్డ్ మిల్లులకు తరలించాలన్నారు. వర్షాలు ఉన్నందున వెంటనే కొనుగోలు చేయాలని డీఆర్డీవో మేన శ్రీను ను ఆదేశించారు. పశు సంపద నష్టపోయిన వారిని వెంటనే ఆదుకునేందుకు ప్రతిపాదనలు అందజేయాలన్నారు. రెండు మండలాల్లో ఇండ్లు కోల్పోయిన బాధితులకు అర్హతల మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని, వెంటనే ప్రతిపాదనలు అందించాలని అధికారులకు సూచించారు. పంట నష్టం సర్వే మూడు రోజుల్లో పూర్తి చేయాలి ధాన్యం కొట్టుకుపోయిన రైతులకు పంట నష్టం కింద పరిహారం అందించేందుకు వారి వివరాలను నమోదు చేయాలన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకునేవిధంగా వ్యవసాయ అధికారులు సర్వే చేయాలన్నారు. ధర్మసాగర్, వేలేరు మండలాల్లో దెబ్బతిన్న రోడ్లను వెంటనే తాత్కాలిక పునరుద్ధరణ చర్యలలో భాగంగా మరమ్మతులు చెప్పటాలన్నారు. రోడ్ల పై ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఉనికిచర్ల నుండి రాపాకపల్లి వరకూ రోడ్డు బాగా లేదని దాన్ని బాగు చేయాలన్నారు. ప్రతిసారి

తరువాయి 2లో

## సమయపాలన పాటించాలి
# వైద్య సిబ్బంది

పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం చేస్తే సహించేది లేదు
జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణలో అలసత్వం వహించేవారికి వేతనాల్లో కోత విధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. మంగళవారం జిల్లా ప్రభుత్వా సుపత్రిని ఆకస్మికంగా కలెక్టర్, సాధారణ వార్డులు, ఐసీయూ వార్డులు, రోగులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, ఓపి సేవలు, సహాయక కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం అన్ని విభాగాల ప్రధాన వైద్యులతో సమావేశం నిర్వహించారు. సిబ్బంది ఖచ్చితమైన సమయపాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజు రోగులకు వేస్తున్న బెడ్‌షీట్లను మార్చాలని సూచించారు. రోగులకు అందించే ఆహారానికి స్పష్టమైన మెనూ ఏర్పాటు చేయాలని సూచించారు.వైద్య సేవలపై రోగులు అభిప్రాయాలు చెప్పేందుకు ఫిర్యాదు బాక్స్‌లు ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం వార్డుల్లో పర్యటించిన కలెక్టర్, చికిత్స పొందుతున్న రోగుల దగ్గరకు వెళ్లి వైద్య సేవలపై స్పందనను అడిగి తెలుసుకున్నారు. రక్షణ చర్యల్లో బాగంగా ఫైర్ ఎస్టింగ్విషర్‌ల గడువు ముగిసినట్లు గుర్తించిన కలెక్టర్, ఇప్పటి వరకు ధృవీకరణ ఎందుకు తీసుకోలేదని పర్యవేక్షకునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సేవలకు సంబంధించిన రికార్డులను భద్రపరచడం కోసం జిల్లా వైద్య శాఖ ఆధీనంలో ఖాళీగా ఉన్న భవనాన్ని వినియోగించాలని సూచించారు. ప్రతి రోజు ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, రోజుకు దాదాపు వెయ్యి మందికిపైగా వైద్యసేవలు అందుకుంటున్నారని పర్యవేక్షకులు డా॥ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రసూతి విభాగాన్ని సందర్శించిన కలెక్టర్, ప్రతి నెల 160180 ప్రసవాలు జరుగుతున్నాయని వైద్యులు తెలిపారు. అందులో సాధారణ ప్రసవాలు, సిజేరియన్‌ల వివరాలు, ప్రమాదకర కేసులను ఎక్కడికి రిఫర్ చేస్తున్నారన్న అంశాలను కూడా కలెక్టర్ వివరంగా ఆరా తీశారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఆసుపత్రిలో ఉన్న ఆక్సిజన్ ప్లాంట్ ఉపయోగించటం లేదని గుర్తించి, లీకేజీల కారణంగా వినియోగం ఆగిపోయిందని వైద్యులు వివరిగా తెలియజేయగా, వెంటనే మరమ్మతులు చేసి సేవల్లోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఆసుపత్రిలో పారిశుద్ధం, రోగుల భద్రత, నాణ్యమైన వైద్యసేవలు నిర్దేశిత విధానంలో అమలు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఆర్ఎంఓ దివ్య అని విభాగాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోచారంలో పిడుగు పడి రైతు, ఎద్దు మృతి



**ప్రజాపక్షం/పరకాల :** హనుమకొండ జిల్లా పరకాల మండలం పోచారం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో పాటు పిడుగు పడడంతో పోచారం గ్రామానికి చెందిన కోస మహిపాల్ రెడ్డి (49) అనే రైతుతో పాటు ఎద్దు మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది.మహిపాల్ రెడ్డి తన వ్యవసాయ భూమిలో పనులు చేస్తుండగా ఒక్కసారిగా భారీ వర్షంతో పాటు పిడుగు పడటంతో ఒక ఎద్దుతో పాటు రైతు మృతి చెందడం జరిగింది.దీంతో పోచారం గ్రామంలో తీవ్ర విషాదం చోటుకుంది. రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# అక్రమ కేసులు ఎత్తివేయాలి

సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ విజ్ఞప్తి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో వామపక్ష నేతలపై పెట్టిన అక్రమ కేసులను నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో రోడ్ల మీదికి వచ్చి ప్రజల కోసం ఉద్యమం చేసిన వామపక్ష నేతలపై ఇష్టారీతిగా రాష్ట్రవ్యాప్తంగా కేసులు పెట్టారని, మానుకోట జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా జిల్లా కేంద్రంలో వామపక్ష నేతలపై అక్రమంగా కేసులు పెట్టించారని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచూపి అక్రమంగా కేసీఆర్ పెట్టిన అక్రమ కేసులన్నీటిని ఎత్తివేసే విధంగా చొరవ చూపాలని ఆయన కోరారు. కోర్టుకు హాజరైన వారిలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు సామ పాపయ్య, పోచారం కృష్ణ కోర్టుకు హాజరైనారు.



# జూబ్లీహిల్స్ ప్రచారంలో కొమ్మూరి సైన్యం



**ప్రజాపక్షం / జనగామ:** జూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి సైన్యం బిజిగా ఉంది. గత కొద్ది రోజులుగా జూబ్లిహిల్స్‌తో ప్రచారం చేస్తుండగా మంగళవారం జిల్లాకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో పాటు రాష్ట్ర యువజన నాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిల సారథ్యంలో జనగామ మార్కెట్ కమిటి ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, చేర్యాల మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు జీవన్ రెడ్డి, బ్లాక్ కాంగెస్ అధ్యక్షులు బాలరాజుగౌడ్, మంజె మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు గంగం నరిసింహ్మారెడ్డి, మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, బుచ్చిరెడ్డి, లక్ష్మి నారాయణ, సాయిలు, కొమ్ము రవి, మ్యాక మల్లేశం, శ్రీనివాస్, శ్రీకాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హరిబాబుగౌడ్, మెరుగు శ్రీనివాస్, చేర్యాల పిఎసిఎస్ ఛైర్మన్ కృష్ణ, శ్రీనివాస్, ఉపేందర్, ప్రకాష్, రాజేష్, రాకేష్ తదితరులు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరుపున ప్రచారం నిర్వయించారు. ఇంటింటి ప్రచారం నిర్వయించి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడి, రేషన్ కార్డులు తదితర వాటిని వివరించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్‌ను ఆదరిస్తున్నారని, బ్రహ్మాండమైన మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. నీవన్ యాదవ్ ఆనే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వయించడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటు అనేక కార్యక్రమాలు నిర్వయించారన్నారు. ప్రజలు నవీన్ యాదవ్ వైపే మొగ్గు చూపుతున్నారని, గెలుపు ఖాయమన్నారు.

## రోగుల పట్ల ప్రేమతో వ్యవహరించాలి

### ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీముద్దీన్

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** రోగుల పట్ల పేమతో వ్యవహరించాలని 108,102,ఉమ్మడి జిల్లా మేనేజర్ నజీముద్దీన్ సిబ్బందికి సూచించారు.మంగళవారం మండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో 108 వాహనాన్ని తనిఖీ చేసారు.ఈ సందర్భంగా వాహనంలోని అత్యవసర పరికరాలు,మందుల రికార్డులను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రోగుల పట్ల పేమతో వ్యవహరించాలని,మానవత్వం చూపించాలని అన్నారు. రోగులను ఇబ్బంది పెట్టకుండా ఫోను వచ్చిన వెంటనే స్పందించి నాణ్యమేన వైద్యం అందేలా దగ్గరలోని ఆసుపత్రికి తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా మేనేజర్ రాజు నాయక్,108,102 సిబ్బంది ఈఎంటి మంచి కట్ల సుదాకర్,పైలెట్ గోండా ప్రవీణ్ కుమార్,కెప్టెన్ బుర్రి రాజశేఖర్, పాల్గొన్నారు.

## రైతులను ఆదుకునేందుకు సర్వే పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

సమస్య ఎదురవుతున్న పరిస్థితుల కారణంగా దేవునూరు లో లెవెల్ కాజ్ ను హై లెవెల్ కాజ్ గా చేస్తే ఇబ్బందులు తప్పుతాయని అన్నారు. వాగు కు హద్దులు నిర్ణయించాలన్నారు. దెబ్బతిన్న రోడ్లను బుధవారం నుండి ప్రారంభించి వారం రోజుల్లో తాత్కాలిక పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వేలేరు కొత్తకొండ ల ఉన్న రోడ్డు స్ట్రెంతేనింగ్ చేయడం తో పాటు కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనాలు సిద్ధం చేయాలని పీఆర్ అధికారులకు సూచించారు. వేలేరు పాఠశాల సమీపంలో ఉన్న డ్రైనేజీ సమస్య ను పరిష్కరించాలన్నారు. అధికారులు మరింత బాధ్యతగా ప్రజలకు సేవలు అందించాలన్నారు. పేద ప్రజల పట్ల బాధ్యత గా పనిచేసే అధికారులు అంటే తనకు ఎంతో ఇష్టం అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పంటలు, రోడ్లు, పశు సంపద నష్టం పై సంబంధిత శాఖల అధికారులు అంచనాలను త్వరగా అందజేయాలన్నారు. . ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ మేన శ్రీను, పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారాం, ఇరిగేషన్ ఈఈ మంగీలాల్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ధర్మసాగర్, వేలేరు తహసీల్దార్లు సదానందం, కోమి, ఎంపీడీవోలు అనిల్ కుమార్, లక్ష్మీ ప్రసన్న, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి, సాగునీటిపారుదల, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు బిసి సంఘాల వినతి

**ప్రజాపక్షం/హనుమకొండ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్, డాక్టర్ విశారదన్ మహరాజ్, రిటైర్డ్ ఐఏఎస్ టి చిరంజీవులు, బాల్రాజ్ గౌడ్ ఆదేశాల మేరకు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని , జిల్లా కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వడంలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ కు విజ్ఞాపన పత్రాన్ని బిసి ఎస్సీ ఎస్టీ జాక్, ఇంటలెక్చువల్ ఫోరం, బిసి జాక్, అన్ని కుల సంఘాల నాయకులతో కలిసి ఇచ్చారు.42 శాతం రిజర్వేషన్ బిల్లుని కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు వారి వారి ఎంపీల తో పార్లమెంటులో బిల్లును పెట్టే విధంగా పోరాటం చేయాలని,ఈ బిల్లును 9 వ షెడ్యూల్ లో చేర్చి ఈ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని, అన్ని పార్టీలలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు ఎంపీలు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు అందరూ కూడా ఒకే తాటిపైకి విచ్చేసి చాలా రోజుల నుండి అణగారిపోతున్న బీసీల భవిష్యత్తు కొరకు, భవిష్యత్తు తరాల పిల్లల కొరకు విద్యా, ఉద్యోగ రంగాలలో, స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం మీటింగ్ పెట్టి అందరిని ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని,అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజెపి కూడా వారు కోరుకున్నట్లు దేశంలోని ప్రజలు ఎవరు డిమాండ్ చేయనప్పటికీ అగ్రవర్ణాల కొరకు 10 శాతం రిజర్వేషన్ ఎలా తెచ్చారో అదే విధంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ కూడా చట్టం చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్పించి బీసీలకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా జేఏసీ చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య, బిసి ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్,బిసి జాక్ కన్వీనర్ తిరునహరి శేషు,బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కే.వీరస్వామి, రిటైర్డ్ ప్రొఫెసర్ సారంగపాణి, భారత మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన సదా లక్ష్మీ , ఇంటలెక్చువల్ ఫోరం నుండి దేవిక, తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గైనీ రవీందర్, బిసి, ఎస్సీ, ఎస్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ మేకల సుమన్, కోఆర్డినేటర్ పొదిల సాయిబాబా, రిటైర్డ్ ప్రిన్సిపాల్ బుర్ర దామోదర్ గౌడ్, బిసి, ఎస్సీ, ఎస్టీ జాక్ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు కోల రమేష్, గూగులోత్ రాజన్న నాయక్, సిపిఐ జిల్లా నాయకులు యేషబోయిన శ్రీనివాస్, ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు కళ్యాణ్, జాక్ సభ్యులు నాగరాజు, రత్నాకర్, ఏసోబు,ఎల్లా స్వామి,ప్రవీణ్, జైపాల్, ప్రతాప్, నాగరాజ్, కే విక్రమ్ రాంబాబు తిరుపతి రవి,రాజు పాల్గొన్నారు.

## టెండర్‌దారుడికి పెనాల్టీ విధించిన ఆలయ ఇఓ సునీత

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** భద్రకాళి ఆలయంలో కొబ్బరి నీళ్ల అమ్మకాలపై వివిధ వార్తాపత్రికలో ప్రచురితమైన కథనాలపై స్పందిస్తూ భద్రకాళి దేవస్థాన ఆలయ ఈఓ రామాల సునీత దృష్టికి తీసుకెళ్ళిన బోర్డు సభ్యులు తోనుపునూరి వీరన్న ఓరుగంటి పూర్ణ ఈ విషయంపై స్పందించిన ఆలయ ఈవో తక్షణమే ఆలయ సూపరింటెండెంట్ క్రాంతి కుమార్‌చే టెండర్ధారుడైన రమేష్‌ను ఆలయ కార్యాలయానికి పిలిపించి వివరణ కోరగా రమేష్ ఇకపై ఇలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకుంటానని తన టెండర్‌ను రద్దు చేయవద్దని ఆలయ ఈవో సునీతను కోరారు.

ఈ సందర్భంగా ఆలయ ఈవో సునిత మాట్లాడుతూ కొబ్బరికాయలు కొట్టే టెండర్ మాత్రమే మీకు ఇచ్చామని కొబ్బరి నీళ్లు అమ్ముకునే అధికారం నీ కు ఇవ్వలేదని హెచ్చరించారు. ఇక నుండి ఆలయంలో కొబ్బరి నీళ్ల అమ్మకాలు నిలిపివేయాలని అలాగే కొబ్బరి నీళ్ల అమ్మకాలపై వచ్చిన కథనానికి టెండర్ధారుడు రమేష్‌కు రూ.15వేల పెనాల్టీ విధిస్తూ ఒక వేళ తిరిగి మరల కొబ్బరి నీళ్లు అమ్మకాలు మొదలు పెడితే టెండర్లు రద్దు చేస్తామని ఇంకోసారి ఇలాంటి తప్పదాలు జరగకుండా టెండర్ధారుడు రమేష్ దగ్గర లిఖిత పూర్వకంగా లేక ను బోర్డు డైరెక్టర్ సమక్షంలో ఆలయ ఈఓకు అందజేశారు. ఆలయంలో టెండర్ నిర్వహిస్తున్న అన్ని షాపు యజమానులు భక్తులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని టెండరుదారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మకాలు జరగాలని టెండర్ధారులకు ఆలయ ఈవో రామల సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి కూచన హరినాథ్ పాల్గొన్నారు.

## నిరక్షరాస్యత మహిళలు విద్య వైపు మొగ్గు చూపాలి

**ప్రజాపక్షం/మంగపేట:** అమ్మకు అక్షరమాల ఓరియంటేషన్ శిక్షణ న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం ఉల్లాస్ లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు ఎంఈఓ పొదేం మేనక అధ్యక్షతన అమ్మకి అక్షరమాల అనే ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉల్లాస్ టాస్ జిల్లా సమన్వయకర్త పీర్ల కృష్ణబాబు మాట్లాడుతూ, అమ్మకు అక్షరమాల అనే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అనివార్య కారణాలవల్ల చదువుకు దూరమైనటువంటి పెద్ద వారిని మహిళలను మరల చదువైపు ప్రోత్సహించడం అని దీని ద్వారా వయోజనులకు వృద్ధిలోకి తీయగలడం జరుగుతుందని తెలియజేశారు. ఏంఈఓ పొదేం మేనక మాట్లాడుతూ అతివల్లో అ క్షర జ్యోతులు వెలిగించాలని ప్రభుత్వం సంకల్పించింది నిరక్షారాత నిర్మూలన అర్ధాంతరంగా చదువు మానేసిన వారికి విద్యనందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్యచరణ చేశాయని తెలియజేశారు. మండలంలో సంపూర్ణ అక్షరాస్యత ఆశయంగా ప్రత్యేక కార్యచరణతో మండల నిరక్ష రాశులు గుర్తింపును చేపట్టారు ఈ ప్రక్రియను మండల విద్యాశాఖ తో పాటు గ్రామీణ అభివృద్ధి శాఖలకు సహకారంతో ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం శ్రీనివాస్ గ్రూపు సంఘాల సిఏ లు మహిళలు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోకూడదు

### ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి



**ప్రజాపక్షం / వేలేరు :** ఆరుగాలం కష్టపడి నిద్ర ఆహారం మాని వేలాది రూపాయల పెట్టుబడి అతితక్కువ ధరలకే దళారులకు దాన్యం అమ్ముకుంటే కష్టపడినదానికి ఫలితం ఉండదు కనుక దళారులను నమ్మి మోసపోకూడదని ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి,వైస్ చైర్మన్ స్రవంతి అన్నారు.మంగళవారం వేలేరు మండలంలోని కన్నారం గ్రామంలో వేలేరు మండల ఐకెపి ఎపిఎం అనిత ఆద్వర్యంలో నిర్వహించిన వరి దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅథిధిగా హాజరై మాట్లాడారు.రైతులు దళారులను నమ్మిమోసపోకూడదనే సదుద్దేశంతోనే రాష్ట్రప్రభుత్వమే దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబిస్తోందని అన్నారు.మొదటి రకం దాన్యానికి 2389/రూపాయలు,రెండవ రకం దాన్యానికి 2369/ రూపాయలు చెల్లించడమేకాకుండా సన్నరకం వరి దాన్యానికి క్వింటాలుకు 500/రూపాయలు బోనస్ చెల్లిండం జరుగుతోంది కనుక రైతులు తమ దాన్యాన్ని దాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని కోరారు.దాన్యం కొనుగోలు దారులు బస్తాకు 41 కిలోలు మాత్రమే తూకం వేయాలని కొనుగోలు దారులకు పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో ఎపిఎం అనిత,గ్రామకార్యదర్శి రవిందర్,కమ్యూనిటీ కోఆర్డినేటర్ సతీష్,జంగంపల్లి ఐలయ్య ,మాచర్ల చందర్,నాగమణి,రమ్య,సరిత,విమల,చంద్రమౌళి,విఒఎలు, మహిళాసంఘాల సభ్యులు హమాలీలు రైతులుపాల్గొన్నారు.

## గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మడలకేంద్రానికి చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు మురావత్ లక్ష్మ ణ్ నాయక్ నూతనంగా నిర్మించిన గృహప్రవేశానికి మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి హాజరై లక్ష్మ ణ్ నాయక్ ఇంటి ఇలవేల్పుకు కొబ్బరికాయ సమర్పించి గృహ ప్రవేశం ప్రారంబించారు కార్యక్రమంలో మండలకాంగ్రేస్ పార్టీ నాయకులు,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు గ్రామస్తులు బంధువులు తదితరులు హాజరయ్యారు.

## ఓటరు జాబితా సవరణను పారదర్శకంగా చేపట్టాలి



**ప్రజాపక్షం/ తొర్రూరు :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ఓటరు జాబితా సవరణను పారదర్శకంగా చేపట్టాలని తహశీల్దార్ గడీల శ్రీనివాస్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితా సవరణపై ఆయా విభాగాల సిబ్బందితో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తామన్నారు. గ్రామాల్లో ఒకే కుటుంబానికి చెందిన ఓట్లు ఒకే వార్డులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక లాగిన్ ఇచ్చి వార్డుల వారిగా జాబితా సవరిస్తామన్నారు. పోలింగ్ శాతం పెంచేందుకు కుటుంబ సభ్యులందరిని ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో డీటీ నర్సయ్య, ఆర్ఐ నజీముద్దీన్, పాలకుర్తి డీటీ గుగులోతు దేవా, ఎన్నికల ఆపరేటర్ ప్రశాంత్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యటనపై ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు, పరిపాలనా విధానాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజా సంక్షేమ పథకాల అమలు పరిశీలనకు ట్రైనీ ఐఎఎస్ అధికారుల బృందం జిల్లా పర్యటనకు వస్తున్నందున శాఖల వారిగా సమగ్ర నివేదికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ట్రైని అధికారుల పర్యటన సందర్భంగా మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య, విద్య, మిషన్ భగీరథ, సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ట్రైనీ అధికారులు విద్యా, వైద్య, అంగన్ వాడి కేంద్రాలు, స్వయం సహాయక సంఘాలు నిర్వహణ, నర్సరీలు, డంపింగ్ యార్డులు,మిషన్ భగీరథ వంటి పథకాల అమలుపై వివరాలు అందించాలని ఆదేశించారు. పలిమెల మండలం లెంకల గడ్డ, మహా ముత్తారం మండలం ములుగుపెల్లిలో పంచాయతిలలో పర్యటన ఉంటుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి ప్రణాళిక లు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే గ్రామాలలో బస చేయాల్సి ఉంటుందని ప్రాథమిక పాఠశాలలో బస, భోజన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అధికారులు ముందస్తుగా మండలంలో పర్యటించి ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అధికారుల పర్యటనకు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు చేయాలని తెలిపారు. రవాణా పర్యవేక్షణ కు లైజనింగ్ అధికారులను నియమించాలని అన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఈఓ రాజేందర్, సంక్షేమ అధికారిని మల్లేశ్వరి, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, ఆయా మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, సీడీపీఓ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీల రాజ్యంగా మారిన కాంగ్రెస్ పాలన

### బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి



**ప్రజాపక్షం/ములుగు:** కాంగ్రెస్ పాలనలో రౌడీ రాజ్యంగా మారిందని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జడ్పి చైర్పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. పక్కా ప్రణాళికతో బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసి, ఫ్లెక్సీలు చింపి, ఫర్నిచర్ ధ్వంసం చేసి నిప్పు పెట్టిన కాంగ్రెస్ గుండాల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జడ్పి చైర్పర్సన్ బడే నాగజ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గుండాల రాజ్యం, రౌడీయిజం పెరిగిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.గత 15 రోజుల క్రితం రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని డిఎంఎఫ్‌టి నిధులు ఏమయ్యాయని మాజీ ఎంఎల్ఏ రేగా కాంతారావు ప్రశ్నించడంతో కాంగ్రెస్ గుండాలు బిఆర్ఎస్ కార్యాలయంపై బిఆర్ఎస్ నాయకులపై భౌతిక దాడులు చేశారని ఆమె ఆరోపించారు. ఇలాంటి దాడులు చేస్తే సహించబోమని ఆమె హెచ్చరించారు.

## మాజీ మంత్రి హరీష్‌రావును పరామర్శించిన నాయకులు



**ప్రజాపక్షం/ములుగు:** మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఏ తన్నీరు హరీష్‌రావు తండ్రి సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జడ్పి చైర్పర్సన్ బడే నాగజ్యోతి, జగదీష్‌లు మంగళవారం సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ములుగు మండలాధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, తాడ్వాయి మాజీ జడ్పిటిసి రామసహాయం శ్రీనివాస రెడ్డి, కొనుకటి ప్రశాంత్, కొమరం సిద్దు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక దృక్పథాన్ని కలిగి ఉండాలి

### జిల్లా సైకియాట్రిస్ట్ కె. ప్రహర్షిత్



**ప్రజాపక్షం/ కమలాపూర్:**ప్రతి విద్యార్థి సమస్యలను ఎదుర్కొనేటప్పుడు మానసిక దృకృథాన్ని కలిగి ఉండాలని జిల్లా సైకియాట్రిస్ట్ ప్రహర్షిత్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. పిఎం శ్రీ కమలాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ అనిత ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు సూసైడ్, ప్రివెన్షన్ స్ట్రెస్ మేనేజ్‌మెంట్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నతులుగా ఎదిగేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్నటువంటి విద్యార్థి సమస్యల పై అవగాహన కల్పించారు. ఆందోళన డిప్రెషన్ స్థితి నుంచి ఎలా బయటపడాలో మార్గాల గురించి వివరించారు. విద్యార్థిని, విద్యార్థులు మానసికంగా బలహీనంగా నిస్సహాయ స్థితిలో ఉన్నప్పుడు డిజిటల్ టెలీ మానస్ నెంబర్ 14416 ను ఏ విధంగా ఉపయోగించాలో తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ... విద్యార్థులు మానసిక ఆరోగ్యాన్ని పెంచుకోవాలని తద్వారా సమస్యలను అధిగమించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ నాగరాజు, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## విజయవంతంగా ఉత్తర భారత పర్యటన

### పలువురికి సన్మాణం, అభినందనలు



**ప్రజాపక్షం / జనగామ :**జనగామ ఆర్‌టిసి అధికారులు 40 మంది ప్రయాణికులతో చేపట్టిన ఉత్తర భారతదేశ పర్యటన విజయవంతమైంది. గత నెల 23న జనగామ నుండి పలు పుణ్యక్షేత్రాలకు పర్యటను వెల్లిన బస్సు 13 రోజుల తరువాత మంగళవారం జనగామకు తిరిగి వచ్చింది. యాత్ర విజయవంతం అయినా సందర్భంగా డిపో మేనేసర్ స్వాతి ఆధ్వర్యంలో డ్రైవర్లు, యాత్రికులు, యాత్రకు రూపకల్పన చేసిన కుర్ర సురేందర్‌ను సన్మాణం చేశారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన 40మంది ప్రయాగరాజ్, వింధ్యాచల్, మిర్జాపూర్, వారణాసి, ఉత్తరప్రదేశ్, అయోధ్య, బీహార్, డిల్లీ, ఉజ్జయిని, షిర్డి, భీమశంకర్, ఘనుగపూర్, బీదర్ తదితర ప్రాంతాలను వెల్లడానికి నిర్ణయించుకోగా 13 రోజుల పాటు యాత్ర నిర్ణయించి గత నెల 23 యాత్రను విజయవంతంగా ప్రారంభించారు. ఇందు కోసం ఇద్దరు డ్రైవర్లతో స్పెషల్ బస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాగ్రత్తగా బస్సు నడిపించిన డ్రైవర్లు, బాలరాజు, అవుట్ సోర్సింగ్ శ్రామిక్ ఎఒం మణితేజ, టూర్ ఆర్గనైజర్ కుర్ర సురేందర్‌ను సన్మాణించారు. యాత్రికులను శాలువాలతో సత్కరించారు. యాత్రను ద్విగిజయం చేసినందుకు డిపో మోనేజర్ స్వాతి అందరిని అభినందించారు. కార్తీక మాసం సందర్భంగా ప్రతి ఆదివారం జనగామ నుండి పంచారామాకు ప్రత్యేక బస్సులు నడిపించనున్నట్లు మేనేజర్ స్వాతి తెలిపారు.

## ఏసుక్రీస్తు కృప అందరిపైనా ఉండాలి: ఎమ్మెల్యే మురళీనాయక్



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** ఏసుక్రీస్తు కృప అందరిపైనా ఉండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని యాదవ నగర్ కాలనీ షారోన్ చర్చిలో మంగళవారం మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ (ఎండిపిఎల్ఎఫ్)6వ వార్షికోత్సవ వేడుక మంగళవారం ఘనంగా జరిగాయి. సంఘ ఫౌండర్ అండ్ చైర్మన్ తిమోతి మల్లెపాక ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ హాజరయ్యారు. ఎండిపిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు జరిపి ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ గారు క్రిస్టియన్స్ పాస్టర్‌తో కలిసి కేక్ కట్ చేసి క్రిస్టియన్ కులస్తులకు, సంఘస్తులకు, మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ ఎండిపిఎల్ఎఫ్ 6వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇలాంటి మరెన్నో వార్షికోత్సవాలు జరుపుకోవాలని, ఏసుక్రీస్తు ఆశీస్సులు వారి కృప క్రిస్టియన్స్ సంఘస్తులపై ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం కుల మతాలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి కోసం కృషి చేస్తోందని అన్నారు. మహబూబాబాద్ జిల్లా పరిధిలోని ఫాస్టర్ స్, సంఘస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రతీ ఉద్యోగికి విరమణ తప్పనిసరి



**ప్రజాపక్షం/ తొర్రూరు :** ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని తొర్రూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మి నారాయణ అన్నారు. పట్టణ కేంద్రంతోని ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ బోధిస్తున్న బత్తుల ఐలయ్య ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ మాస్టర్ ఐలయ్య మణెమ్మ దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమన్నారు. ఐలయ్య తన పదవీ కాలంలో ఎంతో మంది విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. విద్యారంగ అభివృద్ధికి ఐలయ్య చేసిన సేవలు మరువలేనివన్నారు.ఐలయ్య మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందని, ఈ వృత్తిలో విద్యార్థులకు సేవలందించి పదవీ విరమణ పొందుతుండటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఐలయ్య మణెమ్మ దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్య కమిటీ, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. నెల్లికుదురు మండలం రామన్నగూడెం గ్రామంలో ఐలయ్య చేసిన సేవలను గుర్తుపెట్టుకొని పూర్వ విద్యార్థులు గుండా నాగరాజు, సొల్లేటి సంతోశ్‌రెడ్డి, ఆకుతోట రాజేందర్, ఆకుతోట సంతోశ్‌లు ఏసీని బహుకరించారు. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, ఆట,పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సతీశ్‌రెడ్డి, వేణుమాధవరెడ్డి, శ్రీను, బాబు, రవి, మద్ది లింగమూర్తి, పూర్వ విద్యార్థులు చీకటి వీరన్న గౌడ్, బండి వెంకన్న, గాండ్ల వీరన్న, పెరుమాండ్ల కృష్ణ, గాజుల రవి, పంజాల నర్సయ్య, మంజుల, మమత, రజిని, కల్పన, కొమురమ్మ, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేస్తే సమాజం గుర్తింపు తథ్యం



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మహబూబాబాద్ మండలంలోని zphs పర్వతగిరి పాఠశాలలోని అక్టోబర్ 31న ఉద్యోగ విరమణ పొందిన ప్రేమ కుమార్ ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ అక్టోబర్ నెల 31 తారీఖున ఉద్యోగ విరమణ పొందగా మంగళవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు చైర్మన్ తదితరులు ఘనంగా సన్మానించడం జరిగినది ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రేమ్ కుమార్ ఇరవై ఏడు సంవత్సరాలు విద్యా క్షేత్రంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సమాజం మన్నలను పొందారని అంకితభావంతో చేసిన సేవలు వలే ఆయన గుర్తింపు పొందారని అన్నారు. ప్రతీ ఉపాధ్యాయుడూ విధి నిర్వహణలో సమయస్ఫూర్తి, అంకితభావంతో పనిచేయాలని, విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఎదిగేలా తీర్చిదిద్దడంలో ఆజన్మాంతం సంతృప్తి ఉంటుందని అన్నారు. నెల్లూరు ఎంఈఓ రాందాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎన్ రవికుమార్, ప్రభాకర్, శ్రీనివాస్, కృష్ణ, ఉమారాణి, ప్రాథమిక పాఠశాల సంబంధించిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానం.. సహస్ర దీపం



**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ శైవక్షేత్రమైన కాళేశ్వరం ఆలయంలో కార్తీక చతుర్ధశి సందర్భంగా మంగళవారం దేవస్థానం ఆధ్వర్యంలో మహిళా భక్తులు సహస్ర దీపాలంకరణను శోభాయమానంగా అలంకరించారు. మట్టి ప్రమిదలతో దీపాలను వెలిగించి ఓం, లింగాకృతిలో దీపాలను అలంకరించి భక్తిప్రపత్తులు చాటుకున్నారు.

# మహాసభల లోగో ఆవిష్కరణ



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : డిసెంబర్ 10,11, 12 తేదీల్లో జరిగే పీడీఎస్ యూ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో మహాసభ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పీడీఎస్ యూ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు, ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ చారిత్రాత్మక పోరాట వారసత్వం ఉన్న పీడీఎస్ యూ రాష్ట్ర మహాసభలు ఉద్యమాల కేంద్రం వరంగల్ జిల్లాలో నిర్వహించడం అభినందనీయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల విద్య పేదలకు మరింత దూరం అవుతుందన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా నేటికీ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు పేద బడుగు బలహీన వర్గాలకు అందకుండా ప్రభుత్వాలు తమ విధానాలను రూపొందించుకుంటున్నాయన్నారు. పాలకులు కార్పొరేట్, పెట్టుబడి దారులకు ఊడిగం చేసేందుకే ప్రభుత్వాలను నడుపుతున్నాయన్నారు. ప్రభుత్వ విద్యారంగం ధ్వంసం అవుతుందని, అనేక పాఠశాలలు కళాశాలలు యూనివర్సిటీలు మూసివేత గురి అవ్వడమే దీనికి తార్కాణం అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోనే ఉన్న చట్టాలను కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చారన్నారు. ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలు అన్నీ ప్రైవేటుపరం అయ్యాయని, విద్యా రంగాన్ని కూడా పూర్తిగా ప్రవేట్ పరం చేసేందుకు నూతన జాతీయ విద్యా విధానం 2020 తీసుకొచ్చిందన్నారు. దీంతో దేశంలోని ప్రతిష్టాత్మక యూనివర్సిటీలలో కోర్స్ ఫీజులు ఎగ్జామినేషన్ ఫీజులు పెరిగి ఆర్థిక భారం తో విద్యార్థులు ఉన్నత చదువులకు దూ రం అవుతున్నారన్నారు. విద్యార్థుల మెదలను కలుషితం చేయడం కోసం పాఠ్యాంశాల్లో మూఢనమ్మకాలను,మతోన్మాదం ను చొప్పిస్తుందన్నారు. ఎన్సీఈఆ ర్టీ పాఠ్యాంశాల్లో గాంధీని చంపిన గాడ్సే పాఠాలను తీసివేయడం చరిత్ర వక్రీకరణ లో భాగమే అన్నారు. ప్రపంచంలో, వివిధ దేశాల్లో విద్యార్థులు, యువకుల విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నడుస్తున్నాయన్నారు. విద్యార్థుల పోరాటాలతో ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ లాంటి దేశాల్లో ప్రభుత్వా లే కూలిపోయాయని అన్నారు. అంతర్జాతీయ విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తితో దేశ విద్యార్థిలోకం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర ప్రసాద్,శ్రీపాద శ్రీహరి,రంగవల్లి, కోలాశంకర్, దుస్సా చేరాలు లాంటి ఎందరో విద్యార్థి అమరవీరుల త్యాగం తో పురుడోసుకున్న పీడీఎస్ యూ సంస్థ విద్యార్థుల ఉద్యమాన్నీ తీవ్రతరం చేయాలని ఆకాంక్షించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ అధి కారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. కనీసం పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబ ర్స్మెంట్, స్కాలర్షిప్ కూడా విద్యార్థులకు ఇవ్వకుండా మొండిగా వ్యవహరిస్తు దన్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. పాలకులు మారిన వారి విధానాలు మారకపోవడం వల్ల విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడంలేదని అన్నారు. విద్యార్థులు సమస్యల పరిష్కారం కోసం సమరశీల ఐక్య ఉద్యమాలు చేయాలన్నారు డిసెంబర్ 10 10న ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం ముందు బహిరంగ సభ,11 ,12 తేదీల్లో వరంగల్లోని అబ్బాస్ ఫంక్షన్ హాల్లో జరిగే ప్రతినిధుల సభలను జయప్రదం చేయాలని విద్యా ర్థులకు,మేధావులకు,ప్రజాస్వామ్యవాదులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో పీడీఎస్ యూ జాతీయ నాయకులు పి.మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి మధు, డాక్టర్ రాజేష్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, పిడిఎస్ యూ మాజీ నాయకులు బాలరాజు,బండి కోటేశ్వర్, అనిల్ రాజేష్, ప్రకాష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలలుగా నిరసనలు తెలుపుతున్నా కరుణ చూపని ఎమ్మెల్యే



ప్రజాపక్షం/ తొర్రూరు : పట్టణ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులో నిర్మాణాలు పూర్తి అయిన డబుల్ బెడ్రూంల వద్ద సీపీఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లులేని నిరుపేద మహిళలు ఆరు నెలలుగా వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నా స్థానిక ఎమ్మెల్యే కరుణ చూపడం లేదని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. మంగళవారం సీపీఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఆరు నెలలుగా నిరుపేదలు డబుల్ బెడ్రూం పంపిణీ కోసం వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా మహిళలు పడుతున్న బాధలను అర్థం చేసుకొని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి స్పందించి నిరుపేదలైన మహిళలకు డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేయాలని కోరారు. లేనిచో ఆందోళన పోరాటాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి కొమ్ముసబోయిన యాకయ్య, మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఎండి.అమీర్, సంఘం జిల్లా కార్యదర్శి పి.సారయ్య, సీపీఎం పార్టీ సభ్యులు కొమ్ముసబోయిన పుష్ప, డబుల్ బెడ్రూం ఇండ్ల పోరాట కమిటీ సభ్యులు రెడ్డబోయిన అరుణ, మంజుల, రేణుక, రవి, నిరుపేదలు పాల్గొన్నారు.

## 23న మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్

మోషన్ ఐఐటి, నీట్ కాలేజ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



ప్రజాపక్షం/కెయు క్యాంపస్ : హన్మకొండ నయీమ్ నగర్ మోషన్ ఐఐటి, నీట్ జూనియర్ కాలేజీలో మంగళవారం ఈ నేల 23న జరిగే మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ పోస్టర్ ను కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ విడుదల చేయడం జరిగింది. వేణు గోపాల్ గౌడ్ మాట్లాడుతూ ఐఐటి, నీట్ కోచింగ్ కు దేశంలోనే అగ్రగామి విద్య సంస్థ అయిన రాజస్థాన్ కోటా మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీ ఈ నేల 23న దేశవ్యాప్తంగా మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ టాలెంట్ టెస్ట్ ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ అర్హులని అన్నారు. దేశవ్యాప్తంగా మోషన్ టాలెంట్ సెర్చ్ టెస్ట్ వ్రాసే విద్యార్థులలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన 500 మంది విద్యార్థులకు ఉచిత విద్య, రూ. 2.50 కోట్ల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే మోషన్ ఐఐటీ, నీట్ వరంగల్ సెంటర్ నుండి కూడా మోషన్ టాలెంట్ టెస్ట్ లో మొదటి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు మొదటి ర్యాంక్ విద్యార్థికి ల్యాబ్ టాప్ రెండవ ర్యాంక్ సాధియించిన విద్యార్థికి టాబ్ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. కావున ఈ మంచి అవకాశాన్ని ఈ సంవత్సరము 10వ తరగతి చదువుతున్న స్టేట్, సిబిఎస్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, ఏజీఎం శనిగరపు సుమన్, ఏఒ తాళ్లపెల్లి రమేష్, పాక నాగరాజు, రచ్చ కుమార్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు సురేందర్, తాళ్లపెల్లి వెంకట్, రావుల రవీందర్, ఒంటెరు మనోహర్, బోడ సంతోష్, జి. అనిల్, రంజిత్, కాలేజీ సిబ్బంది లక్ష్మణ్, మౌనిక, ఉమ పాల్గొన్నారు.

## రెడ్డిగుడిలో నేడు కార్తీక దీపోత్సవం



ప్రజాపక్షం/గణపురం:గణపురం మండల కేంద్రం లోని చారిత్రక వైభవాన్ని సాక్షిగా నిలిపిన కాకతీయుల కలక్షేత్రం ఉత్తర ముఖం ద్వారమైన శ్రీ నాగలింగేశ్వరాలయం రెడ్డిగుడిలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆధ్యాత్మిక కాంతుల పర్వదినం ప్రారంభమైంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం దీపోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయ ప్రాంగణం అంతటా దీపాల వెలుగులు పరచడానికి పది వేల మట్టి ప్రమిదలను సిద్ధం చేశారు. ఈ క్రమంలో ఉదయం నుండి ఆలయ సేవకులు, కమిటీ సభ్యులు గర్భాలయ ప్రాంగణాన్ని పవిత్రంగా శుద్ధి చేసి, ప్రమిదలను వరుసలుగా ఏర్పాటు చేశారు. అనంతరం వాటిలో నూనె నింపే కార్యక్రమాన్ని ప్రారంభించి సుమారు రెండు క్వింటాళ్ల నూనెతో దీపోత్సవ ఏర్పాట్లు కొనసాగించారు. సా:6 గంటలకు భక్తుల సమక్షంలో స్వామివారికి దీపారాధన, భజనమండలీల కార్యక్రమాలతో వేదికను ప్రకాశవంతం చేయనున్నారు. ప్రతి ఏటా కార్తీక మాసంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఈ దీపోత్సవం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక గర్వకారణంగా మారిందని స్థానికులు చెబుతున్నారు.

## రాగంపేట గ్రామ లంబాడీ జెఏసి నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా భూక్యా జితేందర్ నాయక్

ప్రజాపక్షం/ఖానాపూర్:ఖానాపురం మండలంలోని నర్సంపేట నియోజకవర్గ లంబాడి జెఏసి కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారంగా ఖానాపురం మండల లంబాడి జేసి కమిటీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్, లంబాడి మండల సలహాదారులు నాయకులు జాటోత్ బాలు నాయక్, బాధవత్ బాలకిషన్, జాటోత్ సదర్లాల్ నాయక్ల ఆధ్వర్యంలో రాగంపేట గ్రామంలోని లంబాడీ జేఏసి నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా భూక్య జితేందర్ నాయక్, ఉపాధ్యక్షులుగా వాంకుడోత్ వెంకటేష్ నాయక్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భూక్య వీరేందర్ నాయక్, కన్వీనర్ జి కిషన్ నాయక్, గుగులోతు రమేష్ నాయక్, భూక్య రాములు, భూక్య నరేందర్, భూక్య పుల్లయ్య నాయక్, గుగులోతు బిక్షపతి నాయక్, భాను ప్రకాష్ నాయక్, భూక్య సురేందర్, బిక్షపతి, దేవేందర్, బలరాం, తులస నాయక్, భూక్య దేవేందర్ నాయక్, రవీందర్ నాయక్, ధరావత్ కృష్ణ, గణేష్, వాంకుడోత్ తులసినాయక్, మహేష్, సురేష్ నాయక్, తండా వాసులు పాల్గొన్నారు.

## పాకెట్మనీతో సహాయం చేసిన పదో తరగతి విద్యార్థులు

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: పిల్లలు దాచుకున్న డబ్బుతో నిరాశ్రయులకు వస్తువులు పంపిణీ చేసినట్లు 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ కుమార్ తెలిపారు. తలాంక్ భువన్ పదవ తరగతి చదువుతున్న తన తోటి విద్యార్థులకు కలిసి ఎన్టీఆర్ నగర్లో నీటమునిగిన కుటుంబాలకు పాలు, బ్రెడ్, స్నాక్స్, బిస్కెట్ ప్యాకెట్స్, బూస్ట్, హార్లిక్స్, చాక్లెట్స్, మూన్లాల్, మిక్చర్ ప్యాకెట్లు, రూ.80 వస్తువులు 140 ప్యాకెట్లు మంగళవారం పంపిణీ చేశారు. చిన్నతనం నుండే పిల్లలు చేస్తున్న సేవల కార్యక్రమాన్ని స్థానిక కాలనీవాసులు ప్రజలు శ్రేయాభిలాషులు అభినందించారు. పదవ తరగతి ఈ కార్యక్రమంలో బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు గందె తలాంగ్ భువన్తో తన తోటి స్నేహితులు పెల్లి షణ్ముఖ, పిన్న విహారి, కృష్ణ, దయ, మంచన సాంబావ్, రాజేష్, రాము, అఖిల్, కళ్యాణ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మిదేవిపేటలో ఘనంగా మీసేవ అవతరణ దినోత్సవం

ప్రజాపక్షం/వెంకటాపూర్ : మీసేవ ఈడియం సమాజి దేవేందర్, డియం పోలోజు విజయ్ సమాచారం మేరకు వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీ దేవి పేట గ్రామం పరిధిలోగల మీ సేవ వివిఎల్ ఈ చిలుక తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం మీసేవ అవతరణ దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మీ సేవకు వచ్చిన లబ్ది దారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ 2011 నవంబర్ 4న మీసేవ అవతరణ దినోత్సవం జరిగిందని అన్నారు. దీని ద్వారా ప్రజలకు అందుబాటులో సులువుగా జరిగే పనులు మీసేవ ద్వారా జరుగుతున్నాయని వారు అన్నారు. లక్ష్మీ దేవి పేట లోగల అన్ని గ్రామాల ప్రజలు మీ సేవను సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. మీసేవ లబ్దిదారులు చిర్ర గణేష్, వరికోల్ రమేష్, దేనబోయిన శంకర్, కడివండి తిరుపతి, గుగులోతు వాగ్య, మేక రమేష్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

ప్రజాపక్షం/ తొర్రూరు : విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్శకట్ల అనిల్కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలో తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్)ఆధ్వర్యంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభ సమావేశాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.రాములు అధ్యక్షతన నిర్వహించగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వాల్యానాయక్, సుజాతతో కలిసి జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్శకట్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ యువత శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ బి.రాములు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలతోనే పరిపూర్ణ పౌరులుగా మారుతారని అన్నారు. రిటైర్డ్ ఎంఈఓ జి.మోహన్రెడ్డి, పాఠశాల హెచ్ఎం జి.తనూజ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మంజుల, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శాంతికుమార్, ఉపాధ్యాయులు యాకూబ్ అలీపాల్గొన్నారు.

# బ్యాంకు ఇన్సూరెన్స్ ,చిట్ పండ్స్ అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవాని చంద్ర



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర అద్యక్షతన మంగళవారం జిల్లా కోర్టు సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ఆద్వర్యంలో బ్యాంకు ,ఇన్సూరెన్స్ ,చిట్ ఫండ్స్ అధికారులతో ఈ నెల 15వ తేదిన నిర్వహించే ప్రత్యేక లోక్ ఆదాలత్ కొరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవాని చంద్ర మాట్లాడుతూ వచ్చే నెల 15 వ తేదిన నిర్వహించే ప్రత్యేక లోక్ ఆదాలత్ నందు మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు బ్యాంకు మొండి బకాయిలు, చిట్‌ఫండ్ ఈపి కేసులు రాజీపడే అన్ని కేసులను త్వరితంగ పరిష్కారం అయ్యే విధంగా కేసులను ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించేలా కృషి చేయాలని కక్షిదారులకు సత్వర న్యాయం అందేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య లిడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్‌రావు బ్యాంకు ఇన్సూరెన్స్ ,చిట్‌పండ్స్ అధికారులు క్లైమెట్ అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

# పేద వర్గాలకు ఎర్ర జెండనే భరోసా..

# 100ఏళ్ల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై సిపిఐ పోరాటం

## సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలుపు




**ప్రజాపక్షం / హుస్నాబాద్ / సిద్దిపేట :** దేశంలోని పేద వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఎర్ర జెండనే భరోస ఇస్తుందని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. మంగళవారం అయన సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎడ్ల గురువారెడ్డి భవనంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి మంద పవన్ జిల్లా కార్యదర్శి పాల్గొన్ని మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 ఏళ్ల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తు ఒదని అన్నారు. ఖమ్మం లో జరిగే సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. పేదలకు కార్మికులకు, పీడిత ప్రజలకు, కష్ట జీవుల పార్టీఅని అన్నారు. సుదీర్ఘా పోరాటాలు, నిరంతర త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండకు ఎక్కడ ఎదురులేదని అన్నారు. డిసెంబర్ 26న దేశంలో వంద ఏళ్ల పూర్తి చేసుకోబోతుందని ఈ ఎర్ర జెండకు మరో వంద ఏళ్లు చెక్కు చేదరకుండ పేద పక్షాన ఉంటుందని అన్నారు. ఎర్ర జెండ పార్టీ ఏ ఒక్క వర్గానికి కాదని పేదలు ఉన్నంత వరకు పోరాటాలు ఉంటాయని అన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో సిపిఐ పార్టీ సత్తా ఎంటో చూపాలని అందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికునిగా పని చేసి అబ్బ సిపిఐ అనే విధంగా నిరంతరం ప్రజల కొసం పని చేయాలని కోరారు. సిపిఐ పార్టీ నిరంతరం ప్రజలకు అందు బాటులో ఉందామని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్ట పెట్టాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంత వరకు అందుతున్నాయో సిపిఐ పార్టీ వైపున ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. అసమానతలు లేని సమాజ నిర్మాణం చేయడం భారత కమ్యూనిస్టు పార్టీ సిదాంతమని పేర్కోన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే వందేళ్ల జయంతి ఉత్సవాలను 10 లక్షల మందితో నిర్వహిస్తున్నట్లు అందుకు సిద్దిపేట జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గోనాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు బట్టు దయానందరెడ్డి, కొమ్ముబాస్కర్, కిష్టపురం లక్ష్మన్, ఎడల వనేశ్, జేరిపోతుల జనార్థన్, పిల్లి రజని, జిల్లా కౌన్సి సభ్యులు గజాబీమకర్‌బన్సీలాల్, శ్రీనివాస్, శివలింగ, కృష్ట, సుధాకర్, రంగారెడ్డి, నరేశ్, మధు, రాజు, రాజేశం, ముంజ గోసి, కత్తుల భాస్కర్‌రెడ్డి, హరీఫ్, లక్ష్మన్ తదితరులు పాల్గోన్నారు.

## నేటి నుండి రాముబండ జాతర

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండల పరిధిలోరి జంగంరెడ్డిపల్లి గ్రామ సమీపంలో రాముని బండ జాతర బుధవారం నుండి ప్రారంభమై శుక్రవారం వరకుకొనసాగనుంది. సీతారామలక్ష్మణులు వేలసిన ఈ ప్రాంతంలోని ఆలయం వద్ద ప్రతి ఏట కార్తీకపౌర్ణమి నాడు ప్రారంభమై మూడు రోజుల పాటు ఘనంగా ఈ జాతర కొనసాగనుంది. ఈ జాతరకు తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి ఆధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారు. దిన్న దృష్టిలో పెట్టుకోని ఆలయ నిర్వహకులు ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## నవీన్ యాదవ్‌కు మద్దతుగా కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

### గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కూ మద్దతుగా యూసఫ్ గూడ,బోరబండ ఇన్చార్జ్ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మనోహరాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మనోహరాబాద్ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను కోరారు. కళ్ళకల్ గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రాజు యాదవ్, గ్రామ అధ్యక్షులు కొత్తకాపు శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరబోయిన గోపాల్ ముదిరాజ్, నాయకులు లదిపీర్ల శ్రీనివాస్ గౌడ్, బాలకృష్ణ, మాజీ వార్డ్ సభ్యులు సత్యనారాయణ ముదిరాజ్, యెషం నాగరాజు యాదవ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకుల ప్రచారం

### తాజా మాజీ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ రాజీవ్ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకూ మద్దతుగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మనోహరాబాద్ మండల బిఆర్ఎస్ నాయకులు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మండిపడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తూ కెసిఆర్ పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/ కొండాపూర్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన ప్రియాంక భర్త మేదరి నవీన్ కుమార్ లకు కొండాపూర్ బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు మాక్యం విఠల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పి గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అద్యక్షులు విఠల్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ పండ్ ద్వారా పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ,సంక్షేమ పాలన పలితంగా వేలాది కుటుంబాలకు ఉపశమనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తుల విక్రమ్ ,మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, శ్రీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోర్ అందుకున్న ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/ హత్నూర :** బంజార హిల్స్ ఉప ఎన్నికల్లో బాగంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మంగళవారం నాడు బిఆర్ఎస్ శ్రేణులతో కలసి ఎర్రగడ్డ, శాస్త్రీ నగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈసందర్బంగ ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం ఏర్పాడి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికి జుబ్లిహిల్స్ నియోజకవర్గంలో ఏలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఏ ఇంటికి వెళ్ళిన మాగంటి సునీతలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారీటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.నాయకులు ఎక్స్ ఎంపీపీ వావిలాల సర్సింలు,సాజిత్, కిషోర్, ఇబ్రాహీం, వీరేందర్, అంబటి అర్జున్ , శేఖర్ గౌడ్, పండుగ ,రవికుమార్, ఆశయ్య, శ్రీకాంత్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిని ఢీకొన్న క్రేన్.. స్పాట్లోనే మృతి

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** రోడ్డు దాటుతున్న ఓ వృద్ధురాలిని క్రేన్ ఢీ కొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటన సంగారెడ్డి కంది ఆర్టీ కార్యలయం ఎదురుగా మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కంది మండల కేంద్రంలోని లక్ష్మి నగర్‌కు చెందిన ఇగువే లక్ష్మి బాయి (70) మంగళవారం ఆర్టీఏ కార్యాలయం సమీపంలో రోడ్డు దాటుతోంది. ఈ క్రమంలోనే అటుగా వచ్చిన క్రేను ఒక్కసారిగా ఢీ కొట్టడంతో ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. అనంతరం క్రేన్ డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయినట్లు స్థానికులు తెలిపారు.

## మాజీ మంత్రి హరీష్‌రావుకు పరామర్శ



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మాజీ మంత్రి హరీష్‌రావునుజగదేవ్పూర్ మండల పరిధిలోని పలుగుగడ్డ (మాందాపూర్) మాజీ సర్పంచ్ శ్రీపతి రాజేశ్వరిరవి, బిఆర్ఎస్ నాయకులు పిట్టల ఆంజయ్య ఆయన నివాసంలో మంగళవారం కలిసి పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన హరీష్‌రావు తండ్రి సత్యనారాయణ రావు చిత్ర పటం వద్ద పుష్పాంజలి ఘటించి నావాళులర్పించారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

## ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** జిల్లా పర్యటనలో భాగంగా కౌడిపల్లి మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల ను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు,విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. తల్లి తండుల తో సమావేశం నిర్వహించాలన్నారు. విద్యార్థులకు మాంసాహారం, చికెన్ మెనూ ప్రకారం పెట్టడం లేదని విద్యార్థులు చెప్పారని, ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలుగా నాణ్యమయిన బోజనానికి కట్టుబడి ఉందన్నారు. ప్రతి విద్యార్థికి ఆహారం తినే హక్కు రాజ్యాంగం కల్పించిందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ఫుడ్ కమిషన్ చైర్మన్,సభ్యులు ఆనంద్, గోవర్ధన్ రెడ్డి , శారద, భారతి, జ్యోతి, ఈ కార్యక్రమంలో డిఈఓ రాధకిషన్, డిడబ్ల్యుఓ హేమ భార్గవి, సివిల్ సప్లై అధికారి నిత్యానంద, నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్ రెడ్డి, డిఆర్డిఏపిడి శ్రీనివాసరావు, డిటిడిఓ నీలిమ, తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, కౌడిపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి .పిఏసిఎస్ వైస్ చైర్మన్ చిన్నంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాటూరి శాఖయ్య, మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్, హెచ్‌డబ్ల్యుఓ జయరాజ్, ఎంఈఓ బాల రాజ్ హాస్టల్ వార్డెన్స్ ప్రణయ్, పద్మజ ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండల్ రామయపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు,మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి,శ్రీ చిట్కుల లక్ష్మి రాంరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హనుమంతరావు హాజరై స్థానిక నాయకులతో కలిసి ప్లేట్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మూడు రోజుల క్రితం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన సందర్భంగా మండల కేంద్రమైన మనోహరాబాద్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో రక్తదానం చేసిన వారికి మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షులు,సొసైటీ డైరెక్టర్ జావిద్ పాషా, కాంగ్రెస్ నాయకులు చిట్కుల వెంకట్ రెడ్డి, నరేన్ రెడ్డి, రంగాచారి, ఎరుకల నరసింహ, చిన్ని కృష్ణ, సత్యనారాయణ, స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పెదోడికి నాణ్యమైన ఉచిత బియ్యం పారదర్శకంగా అందాలి

## తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి

## నర్సాపూర్ లో ఫుడ్ కమిషన్ కమిటీ సభ్యుల తనిఖీలు

**ప్రజాపక్షం/నర్సాపూర్:** ప్రతి పెదోడికి నాణ్యమైన ఉచిత బియ్యం పారదర్శకంగా ఉండాలన్ని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని రేషన్ దుకాణాన్ని, పట్టణ సమీపంలోని ఎంఎల్ఎస్ పాయింట్ తో పాటు రెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాలను కమిటీ సభ్యురాలు భూక్యా జ్యోతి ఇతర సభ్యులతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలలో నాణ్యత సరిగ్గా లేదని




నిర్వాహకులకు నోటీసులు ఇచ్చి సంజాయిషీ ఇవ్వాలని డిఇఓ ను ఆదేశించారు. భద్రత నాణ్యత ప్రార ంభ నిల్వలు ప్రభుత్వ పథకాల అమలు వంటి వి పరిశీలించారు. ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద



రేషన్ డీలర్లకు న్యాయం జరిగేలా చూసుకోవడానికి రేషన్ బియ్యం బ్యాగుల లెక్కింపు ఆధారంగా కాకుండా ఖచ్చితమైన బరువు ఆధారంగా పంపిణీ చేయాలన్నారు. ప్రతి పేదోడికి కడుపు నింపాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని సరఫరా చేస్తుందని దీన్ని క్షేత్రస్థాయిలో ప్రతి ఒకరికి పారదర్శకంగా సరఫరా చేసే విషయంలో చిత్తశుద్ధితో వివరించాలన్నారు. ప్రతి రేషన్ షాపులో వస్తువుల నిల్వ పంపిణీ నమోదు పద్ధతులు కార్డుదారులకు సరైన విధంగా సరుకులు అందిస్తున్నారా అని రేషన్ డీలర్లను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు. పౌష్టికారం అభివృద్ధి సేవల నాణ్యత పరిశీలించారు. ప్రాథమిక ఉన్నత, ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమం విద్యా వసతులు పిల్లల హాజరు ఏర్పాటు నిర్వహణను తనిఖీ చేసే ప్రత్యక్షంగా అధికారులకు సూచనలు చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ పారదర్శకంగా నడిపించి లబ్ధిదారులకు పూర్తిగా వర్తింప జెయాలన్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజనం క్రమంగా నాణ్యతతో అందించాలని అందుకు జిల్లా అధికారులతో పాటు సంబంధిత శాఖల అధికారులు సమన్వయం ఉండేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ చైర్మన్ సభ్యులు డీఈవో రాధా కృష్ణ, బిడబ్ల్యుఓ హేమా భార్గవి, సివిల్ సప్లై అధికారి నిత్యానంద, నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, డిఆర్ డిఏ పిడి శ్రీనివాసరావు, తాసిల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.

# నగరం గ్రామంలో ధాన్యం కనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నగరం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్, రామాయంపేట ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రంను ప్రారంభించడం జరిగింది. గ్రేడ్ ఏ రకము క్వింటాలుకు 2389 రూపాయలు, గ్రేడ్ బి రకానికి క్వింటాలుకు 2369 రూపాయలు, సన్న రకానికి బోనస్ గా 500 రూపాయలు అదనంగా ఇవ్వడం జరుగుతుందని సెంటర్ నిర్వాహకులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, వడ్ల కనుగోలు కేంద్రం నిర్వాహకులు కేతావత్ సురేష్, పాత్లోత్ శంకర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగ్లోత్ దేవేందర్, గ్రామస్థులు ఉప్పలయ్య, మోహన్, నాజాం, అనిల్ కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# లోన్ యాప్, బెట్టింగ్ యాప్స్ నమ్మొద్దు

## ఎస్ఐ రాజేష్ వెల్లడి



**ప్రజాపక్షం/నిజాంపేట్:** ప్రజలు సైబర్ నేరగాళ్ళు, లోన్ యాప్, బెట్టింగ్ యాప్ లను నమ్మవద్దని నిజాంపేట స్థానిక ఎస్సై రాజేష్ అన్నారు. నిజాంపేట లో మాట్లాడుతూ, బెట్టింగ్ యాప్, లోన్ యాప్ ల బారిన పడి ప్రజలు తమ జీవితాలను నాశనం చేసుకోవదన్నారు. ఆన్లైన్ మోసాలపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించినప్పటికీ ప్రజలు ఆన్లైన్ మోసాల బారిన పడుతున్నారన్నారు. లోన్ యాప్ ల వల్ల నిండు జీవితాలను నాశనం చేసుకోవదన్నారు.

# ఐకెపి, రైతుల ఆధ్వర్యంలో కొనుగోలు ప్రారంభం



**ప్రజాపక్షం/నిజాంపేట్:** ఐకెపి, రైతుల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో ఐకెపి, రైతుల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. సీరియల్ పద్ధతిలో కొనుగోలు జరపడం జరుగుతుందని పేర్కొన్నారు. తేమశాతం 14 ఉండేలా చూడాలని రైతులకు సూచించారు. నిర్వాహకులు బురాని మంగమ్మ, వాణి, రజిత, కావేరి, రైతులు చాకలి రవి, అందే స్వామి, మ్యాదరి ప్రభాకర్, పిట్లా స్వామి, బోయినీ బాలరాజు, రమేష్ పాల్గొన్నారు.

# నిజాంపేట మండలం నుండి చేగుంట మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డు వేయాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండలం నుండి చేగుంట మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డు వేయాలని రామాయంపేట మండలంలోని డి ధర్మారం గ్రామస్తులు నిజాంపేట మండలానికి చెందిన నాయకులు కొందరు కలిసి మెదక్ శాసనసభ్యులు ఎమ్మెల్యే రోహిత్ రావుకు మంగళవారం రోజున వినతృత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల నుండి ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చెందలేదని రోడ్ల వ్యవస్థ సరిగా లేనందున అభివృద్ధికుంటుపడిందన్నారు. హైవే రోడ్డు వేసినట్లయితే నందిగామ, జద్చర్ తండా, బచ్చు రాజు పల్లి, రాయిలాపూర్, సతార్పల్లి శివాయపల్లి, పులిమామిడి ధర్మారం, చిటోజ్ పల్లి గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వాలకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎవరు పట్టించుకోలేదన్నారు. పై చదువులు చదవడానికి హైదరాబాద్ వెళ్లాలంటే అనేక అవస్థలకు గురవుతున్నారని పేర్కొన్నారు. రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యాయని ప్రయాణం చేయడానికి ఇబ్బందిగా ఉందన్నారు. రోడ్లు తెగిపోవడంతో రవాణా సౌకర్యాలు లేక యువతి యువకులకు చదువుకోవడానికి దూర ప్రాంతాలకు వెళ్లడానికి నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిజాంపేట మండలం నుండి చేగుంట మండలం వరకు హైవే రోడ్డు మంజూరు చేయాలని కోరుతున్నామన్నారు.

# ఆర్థిక అభివృద్ధి ద్వారానే మహిళ సాధికారిత సాధ్యం

సినియర్ సివిల్ జడ్జి ఎ.నాగరాజ్




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఆర్థిక అభివృద్ధి ద్వారానే మహిళల సా అధికారత సాధ్యమని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగ రాజ్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల, సర్వో దయ యూత్ ఆర్గ నైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మహి ళా సాధికారత అనే అంశం పై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతి థిగా జిల్లా జడ్జి హాజరయ్యారు. మహిళల ఆర్థిక స్వలంబతోనే మహిళ సాధికారత సాధ్యమని, రక్షణ కోసం ఏర్పాటు చేయబడిన చట్టాలను దుర్వినియాగం చేయాలనీ చూస్తే పర్యావసానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగవలసి వస్తుందని తెలిపారు. జీవులన్నింటిలోకెల్లా మనుషులే తెలివైనవారని అయినప్పటికీ క్షణికావేశాలతో జీవితా లను ముగిస్తున్నారని అన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి తమ తమ కుటుంబా లను చక్కగా తీర్చి దిద్దుకో వాలని సూచించారు. స్త్రీ తనకు తనే బలం అని మనో ధైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వ ర్యంలో 9 రోజుల శిక్షణ కార్యక్రమం పూర్తిచేసిన పది హేను మంది మహిళలకు ఉచిత కుట్టు మిషిన్, శిక్షణ జడ్జి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూని యర్ సివిల్ జడ్జి జి. అఖిల, కళాశాల ప్రిన్సిపాల్ రమ ణారావు, సర్వోదయ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కవి రాజ్, సమన్వయ కర్త రాజ్ కుమార్, గీతాంజలి, ట్రైనర్ శ్రీలత, 15 గ్రామాల నుంచి మహిళలు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లయ్య

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కన్న సోమశేఖర్ కుమా రుడు కన్న సందీప్ మృతిచెందగా స్టేషన్‌ఘన పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య ఆయన భౌతిక కాయానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయ కులు, పార్టీ శ్రేణులు, తదితరులున్నారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** బైక్ అదుపుతప్పి కింద పడడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో మంగళవారం సా యంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలి పిన వివరాల ప్రకారం హన్మకొండ జిల్లా కోమ టిపల్లికి చెందిన భూక్యా మహేందర్ ఎర్రగడ్డ తండాలో ఉన్న తన బంధువుల ఇంటికి తన ద్విచక్రవాహనంపై బయలుదేరాడు.అతను సోమరాజుపల్లి వెళ్లే దారికి చేరుకున్న క్రమ ంలో ఒక్కసారిగా అతనికి కళ్లు తిరిగినట్టు అయి ద్విచక్రవాహనం అదుపుతప్పి రోడ్డుప క్కనే ఉన్న బోర్డును ఢీకొట్టింది. దీంతో అతనికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు వెంటనే 10 8కు సమాచారం అందించగా 108 సిబ్బంది మహేందర్‌ను జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అందించారు. 108 సిబ్బంది ఈఎంటి భాస్కర్, పైలట్ సంపత్ ఉన్నారు.

## మధిర ఫ్లైఓవర్ బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదం

**మన తెలంగాణ/మధిర:** మధిర ఫ్లైఓవర్ బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ పై వెళ్తున్న రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ నంబూరు రామారావును ఎదురుగా వస్తున్న లారీ ఢీకొ ట్టింది. ఈ ప్రమాదంలో రామారావు తీవ్రంగా గాయపడి రెండు కాళ్లు విరిగాయి. స్థానికులు అప్రమత్తమై అంబులెన్స్ హాస్పిటల్ కు తరలిం చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరు కుని విచారణ చేపట్టారు. మెరుగైన వైద్యం కోసం విజయవాడ తీసుకువెళ్లినట్లు వారి బంధువులు తెలియ చేసినారు.

# కార్మిక సమస్యలను పరిష్కరించాలి

కేటీకే 5 ఇంక్లైన్ గనిలో మ్యాన్ రైడింగ్ పొడిగించాలి

ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** వివిధ గనులపై పెండింగ్ లో ఉన్న కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కేటీకే ఫైవ్ ఇంక్లైన్లో మ్యాన్ రైడింగ్ ను పొడిగించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ వైస్ ప్రెసి డెంట్ మాతంగి రామచందర్ కోరారు.కెటికె5 ఇంక్లైన్ గని మేనేజర్ ను ఏఐటీయూసీ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి గనిలో కార్మికుల సమస్యలను మేనేజర్ కు వివరించారు. ఈ సందర్భంగా రామచందర్ మాట్లాడుతూ.. ముఖ్యంగా వన్ సీం మ్యాన్ రైడింగ్ పొడ గింపు కార్యక్రమాలను వెంటనే ప్రారంభించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ఎస్ ఎస్ 2 డిస్టిక్ నందు వెంటిలేషన్ మెరుగుపరచాలని అన్నారు. రెస్ట్ షెల్టర్ శుభ్రం చేయించాలని మేనేజర్ ను కోరారు. మైనింగ్ స్టాప్ గదులలో వైట్ వాషింగ్ చేయించి సరిపడు కుర్చీలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.బ్రాంచ్ అసి స్టెంట్ సెక్రటరీలు సుధాకర్ రెడ్డి, ఆసిఫ్ పాషా, పిట్ సెక్ర టరీ దోర్నాల తిరుపతి పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం సైట్ ఇంజనీర్ మృతి

గుట్టు చప్పుడు కాకుండా వాహనాన్ని దాచిన వైనం

విలేకరులు వెళ్లాక.. స్టేషన్ కు తీసుకొచ్చిన వాహనం



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మేడారం జాతర సంద ర్భంగా పరకాల ములుగు ప్రధాన రహదారి బుర్రకాయల గూడెం. రైస్ మిల్లు ఎదురుగా రోడ్డుకు ప్యాచ్ వర్క్ చేస్తుం డగా కంపెనీ సైట్ ఇంజనీర్ సర్వ రాకేష్ మార్కింగ్ చేస్తుం డగా జెసిబి లాంటి పెద్ద వాహనం అతివేగంగా వచ్చి సైట్ ఇంజనీర్ కు బలంగా ఢీకొట్టడంతో కంపెనీ సైట్ ఇంజ నీర్ కొట్టుమిట్టలాడుతూ, అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఢీ కొట్టిన వాహనాన్ని రైస్ మిల్లులో దాచి మృతదేహాన్ని గుట్టు చప్పుడు కాకుండా తీసుకు వెళ్తున్న సందర్భంలో ఆ నోట ఈ నోట బయటపడడంతో వంద పడకల ఆసుపత్రికి తర లించినట్లు సమాచారం. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ గ్రామానికి చెందిన సర్వ రాకేష్ అనే సైట్ ఇంజనీర్ గణపురం మండలంలోని గాంధీనగర్ గ్రామంలోని డాంబర్ ప్లాంట్ లో సైట్ ఇంజ నీర్ గా పని చేస్తున్నాడు. దీంతో రాకేష్ కిందపడి గిలగిలా కొట్టుకుంటున్నాడు. రాకేష్ ముందు భాగం తీవ్రంగా గాయ పడ్డాడు. ఈ క్రమంలో గణపురంకు చెందిన కొందరు అటుగా వెళ్తున్న వారు గమనించి ఆయన వద్దకు వెళ్లి హార్ట్ బీట్ (సిపిఆర్) చేశారు. ఒక్కసారి కండ్లు తెరిచి చూసి మృతి చెందినట్లు తెలిపారు. అప్పటికే కాంట్రాక్టర్ బాడీని గుట్టు చప్పుడు కాకుండా తీసుకు వెళ్లే ప్రయత్నం చేశాడు. ఢీకొట్టిన వాహనాన్ని రైస్ మిల్లులో దాచి పోయాడు. విషయం తెలుసుకున్న విలేకరులు రైస్ మిల్లు వద్దకు వెళ్లి వాహనాన్ని ఫోటో తీసుకున్న క్రమంలో పది నిమిషాల తర్వాత ఆ వాహనాన్ని అతి స్పీడ్ గా వచ్చి పోలీస్ స్టేషన్ లో పెట్టాడు. ఇదంతా చూస్తుంటే ఒక మిస ్టరీ లాగా ఉంది. సైట్ ఇంజనీర్ ను కావాలని చంపారా. లేక యాక్సిడెంట్ వల్ల చనిపోయాడా అనేది మిస్టరీగా మారింది. ఏది ఏమైనా పోలీసుల ఇంటరా గేషన్ లో బయ టపడునుంది. మృతునికి భార్య ఒక కుమారుడు ఉన్నారు.

## కోటగుళ్ల దీపోత్సవానికి అంకురార్పణ



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రం లోని కాకతీయుల కళాక్షే త్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో బుధవారం నిర్వహించే దీపోత్సవ కార్యక్రమానికి మంగళవారం అంకురార్పణ జరిగింది. కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వ హించి పంచజ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ప్రారంభించారు. బుధవారం 21 వేల మట్టి ప్రమిదలతో నిర్వహించే దీపో త్సవం సందర్భంగా శాస్త్రక్తంగా ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు.


## ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న ఫుడ్ కమిషన్ చైర్మన్, సభ్యులు



**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. మంగళ వారం వారు ఏడుపాయల క్షేత్రానికి చేరుకోగానే ఆలయ పూజా రులు, సిబ్బంది పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. రాజగో పురంలో ఏర్పాటుచేసిన ఉత్సవ విగ్రహానికి ఫుడ్ కమిటీ చైర్మన్ తో పాటు సభ్యులు ఓరగంటి ఆనంద్. గోవర్ధన్ రెడ్డి, రంగినేని శారద, ముల్లు కుంట్ల భారతి, భుక్య జ్యోతి లు ప్రత్యేక పూజలు చేసి అమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ సిబ్బంది పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, తహిసిల్దార్ శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి లో డిపాజిట్ సేకరణ మహోత్సవం

డిసిసిబి మేనేజర్ దీపక్ కుమార్



**ప్రనజాపక్షం/పాపన్నపేట:** జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో ఈనెల ఒకటి నుండి 30 వరకు డిపాజిట్ల సేకరణ మహో త్సవం నిర్వహిస్తున్నట్లు బ్యాంక్ మేనేజర్ దీపక్ కుమార్ వెల్లడించారు. మాస ఉత్స వాలలో భాగంగా ఆయన మండల కేంద్ర మైన పాపన్నపేటలో మాట్లాడారు. ఇందు లో భాగంగా స్వర్ణానిధి డిపాజిట్ పథకం చేపట్టినట్లు ఆయన తెలి పారు. ఈ పథకంలో భాగంగా 444 రోజులకు గాను అత్యధిక శా తం 7.75 శాతం వడ్డీ ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. సీనియ ర్ సిటిజన్లకు 8.25 శాతం వడ్డీ ఇస్తారని ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. తమ బ్యాం కు లో లాకర్ సౌకర్యంతో పాటు గోల్డ్ లోన్ సౌకర్యం ఉందని ఆయన వెల్లడించారు.

## రోడ్లపై ధాన్యం, ప్రమాదాలకు కారణం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధిలోని రోడ్లపై వరి ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారకులు కావద్దన్నారు. కారణమైతే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన ఎల్లాపూర్ వద్ద ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడుతూ, రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. రాత్రివేళ ధాన్యం కుప్పలపై నల్లని టార్పా లిన్ కప్పి ఉంచడం వల్ల అవి వాహనదారులకు కనిపించక పెద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నారు. వాహనదారులకు ఇబ్బం దులు లేకుండా వేరే చోట ధాన్యం ఆరబోసుకోవాలన్నారు. ధాన్యం కుప్పల వద్ద ప్రమాదాలు జరిగితే చర్యలు తప్పవన్నారు. రైతులు సహకరించాలని సూచించారు. పోలీసు సిబ్బంది, న్నారు.

## మండల నాయి బ్రాహ్మణ నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ నూతన కార్యవర్గం జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్య దర్శి గజ్వెల్లి రఘుపతి ఆద్వర్యంలో మండల కమిటీతోపాటు గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా నడి గట్టు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్‌లను గ్రామ కమిటి అధ్యక్షునిగా బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనం తరం వెంకటస్వామి మాట్లాడుతూ నాయిబ్రాహ్మణ సంఘ అభివృ ద్ధికి తనవంతుగా, హక్కుల పోరాటం కోసం కృషి చేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలతోపాటు అందరినీ కలుపుకుని పోయి సంఘ అభివృద్ధికి పాటుపడతామన్నారు.

# కోట్లతో నిర్మించిన చెక్ డ్యాం

## నాణ్యత లోపంతో తెగిన కట్ట

### పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కోలుకొండ వాగుపై గత నాలుగు సంవత్సరాల క్రితం కోట్లాది రూపాయలతో రైతులకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన దేవరుప్పుల, చిన్నమడూర్, చౌడూరు, చెక్ డ్యామ్‌ల నిర్మాణంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కోలుకొండ వాగుపై నిర్మించిన చెక్‌డ్యాం పక్కన కట్ట నిర్మాణంలో నాణ్యత లోపం వల్ల సరైన విధంగా నిర్మించలేదని రైతులు ఆవేధన చెందుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం కురిసిన మొంథా తుఫాన్ ప్రభావంతో వాగులు ఉప్పొంగడంతో చెక్ డ్యాం పక్కన ఇరువైపులా కట్టిన కట్టను రాతితో నిర్మించకపోవడంతో పూర్తిగా తెగిపోవడంతో చుక్క నీరు లేకుండా వెళ్లిపోయిందని ఆవేధన వ్యక్తం చేశారు. చెక్ డ్యాంలో నీళ్లు ఉన్నట్లయితే వరి పంటలకు ఉపయోగపడేవిధంగా ఉండేదని రైతులు ఆవేధన చెందుతున్నారు. అధికారులు చెక్ డ్యాం విషయంలో పరిశీలించకుండా పట్టించుకోవడం లేదని రైతులు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి చొరవ తీసుకుని తెగిన కట్ట నిర్మాణాన్ని నాణ్యతాపరంగా మరమ్మత్తులు చేపట్టే విధంగా నిర్మించాలని రైతులు, ప్రజలు ఎమ్మెల్యేని కోరుతున్నారు.

## ఓవర్ లోడ్‌తో వెళ్తున్న వాహనాలను సీజ్ చేసిన రవాణా అధికారులు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** వాహన తనిఖీలలో భాగంగా సరైన పత్రాలు లేని ఓవర్ లోడ్‌తో వెళ్తున్న నాలుగు వాహనాలను ఆర్టీవో ఆధ్వర్యంలో రవాణా అధికారులు సీజ్ చేయడం జరిగింది. వీటిలో రెండు గూడ్స్, రెండు టిప్పర్లున్నాయి. జిల్లా ఆర్టీవో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలని, ఆటో రిక్షాలలో పరిమితికి మించి మనుషులను తరలించరాదని, హెవీ టిప్పర్లలో పరిమితికి మించి లోడు రవాణా చేయకూడదని, పై నిబంధనలను పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## అనాథ విద్యార్థులకు చేయూతనందించిన సభియభాను

**ప్రజాపక్షం, తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న సభియా భాను ఈ పాఠశాలలో చదువుతున్న 22మంది పదవ తరగతి అనాథ విద్యార్థుల పరీక్ష ఫీజులను చెల్లించి వారికి చేయూతనందించారు. ఆర్థికంగా వెనుకబడిన, తల్లిదండ్రులు లేని ఈ విద్యార్థులు పరీక్ష ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడుతుండగా ఉపాధ్యాయురాలు సభియాభాను మానవత్వంతో విద్యార్థులను ఆదుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మాకు పరీక్ష ఫీజులు చెల్లించే స్థోమత లేకపోవడంతో మా హిందీ టీచర్ సభియా భాను మాకు అండగా నిలిచి మా చదువును కొనసాగించేందుకు సహాయం చేశారని తెలిపారు. ఉపాధ్యాయురాలు సభియ భాను మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు రోజువారి కూలీలు, పరీక్ష ఫీజులు కట్టలేని స్థితి ఉంటుందన్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల పరీక్ష ఫీజులు పూర్తిగా చెల్లించే విధంగా కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రామాలయంలో తులసి దామోదర కళ్యాణ మహోత్సవం

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన కాకతీయుల కాలం నాటి శ్రీ శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా 5వ తారీఖు బుధవారం సాయంత్రం ఐదు గంటలకు తులసి దామోదర కళ్యాణ మహోత్స వం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ముందుగా ఆలయంలో ఉదయం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు తెలియజేశారు.



## యువతలో సమాజ సేవ పెంచడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం

### ఎన్ఎస్ఎస్ డిపిఒ డాక్టర్ జానీ నాయక్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** యువతలో సమాజ సేవ పెంచడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యమని ఎన్ఎస్ఎస్ డీపీవో డాక్టర్ జానీ నాయక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాముని పావని కుమారి అన్నారు. మంగళవారం ఎన్ఎస్ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో యశ్వంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఏడు రోజుల ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపల్ నాముని పావని కుమారి అధ్యక్షతన ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పర్యావరణ పరిక్షణలో భాగంగా సే నో టూ ప్లాస్టిక్‌లో పాల్గొని ప్రజలను చైతన్య పరుస్తూ ఒక మంచి పౌరునిగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ రవి ప్రసాద్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం దివాకర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపకులు అబ్దుల్, శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, పాల్గొన్నారు.




# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** 50 వసంతాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన 1974 నుండి 1978 వరకు విధ్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు సుమారు 200 మంది పాల్గొని 50 వసంతాల సమ్మేళనం విజయవంతంగా చేశారు. హైదరాబాద్‌లోని ఉప్పల్ ఎస్‌విఎం ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఇందులో ఎందరు మహానుభావులు, వివిధ రంగాలలో స్థిరపడ్డారు. ఇంజనీరింగ్, డాక్టర్లు, టీచర్స్, అడ్వకేట్స్, వ్యాపార వాణిజ్య వర్గాలలో స్థిరపడి చిన్ననాటి జ్ఞాపకాలను, అనుభూతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. అందర్నీ ఒక తాటిపైకి తీసుకొని వచ్చేందుకు నిర్వాహాకులు కొల్లూరు కృష్ణమూర్తి, మెజీషియన్ జూలకంటి శ్రీనివాస్ రెడ్డి, జూలకంటి నరసింహారెడ్డి, మంతెన యాకయ్య, ఆకుల రవీందర్ రెండు నెలల నుండి విశేష కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 200 మంది పూర్వ విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య 50 వసంతాల వేడుకలను ఆటపాటల మధ్య ఘనంగా నిర్వహించుకొని ఒకరి భావాలు మరొకరు నెమరు వేసుకొని బాధాతప్త హృదయంతో ఎవరి స్వస్థలంకు వారు చేరుకున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో డాక్టర్ బి రమేష్ కుమార్, భాస్కర్ రెడ్డి, కె నర్సింహారెడ్డి, దార్నా ఆదిలక్ష్మి, జె సువర్ణ, సముద్రాల రోహిణి మిత్రబృందం, 1974 నుండి 1978 పూర్వ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. ప్రత్యక్షంగా పరోక్షంగా అందరి సహకారంతో ప్రోగ్రాముని చాలా గ్రాండ్‌గా జరుపుకున్నారు. మొదటి సమావేశంలో గురువులను సన్మానించుకున్నారు.



## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మొంథా తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయంలో పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని తహశిల్దార్ రాజేష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంట నష్టంపై సమగ్ర విచారణ చేపట్టి రైతులకు సమగ్ర విచారణ చేపట్టి రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రాజు, నాయకులు యాకయ్య, రాజు, శ్రీను, పెద్ద రాములు, కొమురయ్య, శంషుద్దీన్, నాగరాజు, ప్రభాకర్, రఘుపతి, సుధాకర్, , రాజు, పాల్గొన్నారు.

## చున్నీతో ఉరి వేసుకొని మహిళా మృతి

### అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం సీఐ నరేష్ కుమార్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి లోని ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న మహిళ ఇరుప అనిత అనారోగ్యం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు భూపాలపల్లి సీఐ డి.నరేష్ కుమార్ తెలిపారు. మృతు రాలు తండ్రి ఇరుప లక్ష్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ములుగు జిల్లా తాడ్వాయి మండలం రంగాపూర్ కుచెందిన తన కూతురు ఇరుప అని (30) గత ఒక సంవత్సరం నుంచి భూపాలపల్లి ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్ గా పని చేస్తుందని, ఇటీవలి కాలంలో ఆమె ఆరోగ్యం సహకరించడం లేదని సోమవారం రాత్రి, భూపాలపల్లి లోని మంజునగర్ ప్రాంతంలో తాను కిరాయికి ఉంటున్న తన నివాసంలో చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈ ఘటనపై తన తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తన మరణానికి గల అసలు కారణాలు వెలికితీయడానికి పోలీసులు అన్ని కోణాలలో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సిఐ డి.నరేష్ కుమార్ వెల్లడించారు.

## అన్నారం బ్యారేజీలోకి కొట్టుకొచ్చిన యువకుడి మృతదేహం

### మంథని వద్ద గోదావరిలో గల్లంతైన యువకుడిగా గుర్తింపు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్నారం బ్యారేజి నీటి ప్రవాహంలో యువకుడి మృతదేహం కొట్టుకువచ్చింది. అన్నారం బ్యారేజి నీటి ప్రవాహంలో కొట్టుకుపోతున్న మృతదేహాన్ని అక్కడే ఉన్న స్థానికులు గమనించి కాళేశ్వరం పోలీసులకు సమాచారం అందించారు. పెద్దపల్లి జిల్లా మంథని గోదావరి నదిలో సోమవారం స్నానానికి వెళ్ళి నీటి ప్రవాహంలో గల్లంతైన రావికంటి సాయి (30) అనే యువకుడిగా గుర్తించారు. మంథని వద్ద సోమవారం గోదావరిలో గల్లంతైన యువకుడి మృతదేహం ఆచూకీ కోసం పడవలతో ఉదయం నుండి సాయంత్రం వరకు గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులకు మృతదేహం లభ్యం కాలేదు. గోదావరి ప్రవాహ ఉధృతి కారణంగా మంథని గోదావరిలో గల్లంతైన యువకుడి మృతదేహం మంగళవారం అన్నారం బ్యారేజిలోకి నీటి ప్రవాహంలో కొట్టుకొచ్చి బ్యారేజి పియర్లను తాకి ఆగింది. మంథని గోదావరిలో సోమవారం గల్లైంతైన యువకుడిగా గుర్తించిన మంథని పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంథనికి తరలించారు.

## గై హాజరైన సింగరేణి ఉద్యోగులకు నేడు కౌన్సిలింగ్

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని సింగరేణి ఓసీ త్రీలో పనిచేస్తున్న సింగరేణి గై హాజరైన ఉద్యోగులు నేడు బుధవారం కౌన్సిలింగ్ కు హాజరుకావాలని సింగరేణి అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి ఉద్యోగులు అక్టోబర్25 నెలలో అండర్ గ్రౌండ్ ఉద్యోగులు 16 మస్టర్ల కంటే మరియు సర్ఫేస్ ఉద్యోగులు 20 మస్టర్ల కంటే తక్కువగా చేసినందుకు కే.టి.కే. ఓసిIII ప్రాజెక్ట్ (యు జి), మేనేజర్ కార్యాలయము నందు జరిగే కౌన్సిల్లింగ్ కు కుటుంబ సభ్యులతో హాజరు కావాలని లేనిచో మరుసటి రోజు మస్టరు నిలుపవేయబడుతుందన్నారు.